వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఆరోగ్య బీమా కల్పించాలి

- ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్

ఉదయశ్రీ కుటుంబ సభ్యులకు రూ.60 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ అందజేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది

సూర్యాపేట రూరల్, మే 28 : వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి ఆరోగ్య బీమా వెంటనే కల్పించాలని, తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ పరిధిలోని గాంధీనగర్ సమీపంలో గల ఫంక్షన్ హాల్‌లో సూర్యాపేట మండల రేఖ్యానాయక్‌తండాకు చెందిన ఉదయశ్రీ సంతాప సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే ఆరోగ్య సిబ్బందికి, ఆశ కార్యకర్తలకు ఆరోగ్య బీమా కల్పించాలన్నారు.

అనంతరం వైద్యాధికారుల సహకారంతో ఉదయ శ్రీ కుటుంబ సభ్యులకు రూ.60 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ పరిపాలన అధికారి డాక్టర్ వెంకటరమణ, వైద్యాధికారులు హర్ష వర్ధన్, చంద్రశేఖర్, వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది మేరీ నిర్మల, సుకన్య, సైదులు, మేరి, సరస్వతి, పద్మావతి, జానీబేగం, విజయ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఏడీఏ జగ్గునాయక్

దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏడీఏ జగ్గునాయక్

నూతనకల్, మే 28 : రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఏడీఏ జగ్గునాయక్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్, ఎరువుల విక్రయ దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడారు. రైతులు డీలర్ల వద్ద విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తున్నప్పుడు తప్పకుండా బిల్లులు పొందాలని సూచించారు. బిల్లులు భద్రపరుచుకోవాలని, ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టే రైతన్నలకు మోసం చేయవద్దన్నారు. డీలర్లు తమ లైసెన్స్‌ను, స్టాక్ బోర్డు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఏఈఓ జానయ్య ఉన్నారు

విద్యా సదస్సును జయప్రదం చేయాలి

- డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగయ్య

విద్యా సదస్సు కరపత్రం ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

సూర్యాపేట అర్బన్, మే 28 : ఈ నెల 31న నల్లగొండ జిల్లా కేంద్రంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య కోరారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సదస్సు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఉపాధ్యాయుడు సామాజిక బాధ్యత పాటిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

కార్యక్రమంలో బి వి రావు, దశరథ రామారావు, యోగానంద్, వేణు, ఆనంద్, భాస్కర్, సిద్దిక్ పాషా, సింహాద్రి, వెంకట్ రెడ్డి, వెంకన్న, యాదగిరి, నాగయ్య పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం

- తల్లీబిడ్డ క్షేమం

క్షేమంగా ఉన్న తల్లీబిడ్డలు

గరిడేపల్లి, మే 28 : పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108 వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవించింది. మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన బత్తిని రామకృష్ణ భార్య శబరి నిండు గర్భిణీ కాగా మంగళవారం ఉదయం 8:45 గంటల సమయంలో పురిటి నొప్పులు ప్రారంభం కాగా వెంటనే 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది వెంటనే స్పందించి గ్రామానికి చేరుకుని గర్భిణీని మిర్యాలగూడ దవాఖానకు తరలిస్తుండగా గరిడేపల్లి వద్ద నొప్పులు తీవ్రం కావడంతో ఈఎంటీ బి.నాగరాజు కాన్పు చేశాడు. శబరి మగబిడ్డకు జన్మనివ్వగా తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారు.

జూన్ 1న హనుమాన్ జయంతి

నేరేడుచర్ల, మే 28 : నేరేడుచర్ల పట్టణంలోని శివాలయం, సాయిబాబా ఆలయ ఆవరణలోని హనుమాన్ దేవాలయంలో జూన్ 1న హనుమాన్ జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఉదయం 6:30 గంటలకు స్వామి వారికి అభిషేకం, అలంకరణ, ఆకుపూజ, 9 గంటలకు ఖమ్మంకు చెందిన సుందరకాండ శ్రీనివాస్‌రావు చేత హనుమాన్ చాలీసా పారాయణం, మధ్యాహ్నం 1 గంటకు వెంపటి వెంకన్న–కరుణ దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

విద్యుదాఘాతంతో బర్రె మృతి

చిలుకూరు, మే 28 : విద్యుదాఘతంతో పాడి బర్రె మృతి చెందిన ఘటన మంగళవారం మండల పరిధిలోని రామాపురం గ్రామంలో జరిగింది. రోజువారీగా మేత కోసం పొలాలకు వెళ్లిన బర్రె విద్యుత్ షాక్‌కు గురై చనిపోయింది. సుమారు రూ.70 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | ఉమ్మడి నల్గొండ : 9182777636
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777106 | భువనగిరి : 9182777636

పోలీసు కుటుంబాలకు బాసటగా భద్రతా పథకం

- ఎస్పీ రాహుల్ హెగ్డే

వెంకటయ్య కుటుంబానికి సాయం అందజేస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, మే 28 : పోలీసు సిబ్బంది కుటుంబాలకు పోలీస్ భద్రతా పథకం బాసటగా నిలుస్తుందని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సూర్యాపేట జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్‌లో పని చేస్తున్న ఏఆర్ ఎస్ఐ వెంకటయ్య అకాలంగా మరణించాడు. దాంతో ఆయన కుటుంబ సభ్యులకు పోలీసు భద్రతా పథకం కింద రూ.6 లక్షలను మంగళవారం ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా పోలీస్ కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో ఏఓ మంజుభార్గవి, పోలీస్ సంఘం అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఏఎస్ఐ కృష్ణ పాల్గొన్నారు.

రోడ్లపైనే మురుగు..

తుంగతుర్తిలో పూడుకపోయిన మురుగు కాల్వ

తుంగతుర్తి, మే 28 : ప్రభుత్వాలు మారుతున్న అధికారులు వస్తూ పోతున్నా తుంగతుర్తి మండల కేంద్రంలో పారిశుధ్య లేమి కొట్టొంచినట్లుగా కనపిస్తున్నది. ఒక పక్క అధికారుల నిర్లక్ష్యం మరోపక్క నిధుల కొరతతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలో మెయిన్‌రోడ్‌తో పాటు ఎంపీడీఓ కార్యాలయం పక్క వీధి నుంచి వెంపటికి వెళ్లే మార్గంలోని కులువైపు డబ్బాల ప్రాంతంలోని మురుగు కాల్వ పూర్తిగా నిండి దుర్వాసన వెదజల్లుతున్నది. గ్రామ పంచాయతీ సిబ్బంది దోమల మందు పిచికారిని మరిచారు. గ్రామ పంచాయతీకి ప్రస్తుతం సంత వేలం డబ్బులు వస్తూన్నా అభివృద్ధి మాత్రం శూన్యంగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. తక్షణమే కలెక్టర్ స్పందించి గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు విడుదల చేస్తూ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు.

యాగన్న ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్

నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి, మే 28 : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకుడు, కామ్రేడ్ పోలెబోయిన యాగన్న (వెంకన్న) 3వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పాటల సీడీని ఆవిష్కరించారు. ముందుగా స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు పోలెబోయిన లింగయ్య, ఇప్టూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఇప్టూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, సంపేట కాశయ్య, తడకమల్ల సంజీవ, వడకల బయ్యన్న, చామకూరి నర్సయ్య, పోలోబోయిన మధుకర్, పుల్లూరి సింహాద్రి, భరత్, ప్రవీణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

ఆత్మకూర్.ఎస్, మే 28 : మండల పరిధిలోని నెమ్మికల్ దండుమైసమ్మ ఆలయ హుండీ ఆదాయన్ని మంగళవారం గ్రామస్తుల సమక్షంలో లెక్కించారు. నెల రోజులకు గాను రూ.3,81,250 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారి కుశలయ్య తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటలక్ష్మి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక జన్మదిన వేడుకలు

సామూహిక జన్మదిన వేడుకలో పాల్గొన్న రిటైర్డ్ ఉద్యోగులు

బొడ్రాయిబజార్, మే 28 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో మే నెలలో జన్మించిన పెన్షనర్స్‌కు సామూహిక జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మే నెలలో జన్మించిన 80 సంవత్సరాల పైబడిన వారిని ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్.సుదర్శన్‌రెడ్డి, కోశాధికారి సోమయ్య, పట్టణ అధ్యక్షుడు దండ శ్యాంసుందర్‌రెడ్డి, సోమయ్య, రాములు, సురేందర్‌రెడ్డి, వీరయ్య, అశోక్, నరేందర్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఆత్మకూర్.ఎస్, మే 28 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని శెట్టిగూడెం గ్రామ శివారులో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోతె మండలం రామాపురం గ్రామానికి చెందిన ధరావత్ సైదులు (45) కూలీ పని కోసం శెట్టిగూడెం గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో ఎదురుగా వచ్చిన లారీ సైదులు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొనడంతో సైదులు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం సూర్యాపేట ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. సైదులు కుమారుడు విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

మనస్థాపంతో రైతు ఆత్మహత్య

పెన్‌పహాడ్, మే 28 : మనస్థాపంతో రైతు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని మాచారం ఆవాసం అనిరెడ్డిగూడెంలో మంగళవారం జరిగింది. ఎస్ఐ రవీందర్ తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన చింత జగదీశ్వర్‌రెడ్డి తన వ్యవసాయ భూమిని సర్వే చేయించడానికి చుట్టుపక్క రైతులకు నోటీసులు అందజేసి సదరు తేదీన సర్వే నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో పక్క రైతు, మాజీ సర్పంచ్ భర్త ఇటికాల శ్రీను సర్వే చేయకుండా అడ్డుపడి జగదీశ్వర్‌రెడ్డితో పాటు అతడి కుమారుడు చింత శేఖర్‌రెడ్డి (40)ని ఇష్టారాజ్యంగా దుర్భాషలాడి సర్వేను నిలుపుదల చేయించాడు. దాంతో శేఖర్‌రెడ్డి మనస్థాపం చెంది ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయాడు. శేఖర్‌రెడ్డికి వివాహం జరిగి విడాకులు అయ్యాయి. అయితే మాజీ సర్పంచ్ భర్త శ్రీను తమ సొంత భూముల కాడా అడ్డమైన బూతులు తిట్టినాడు. నాకు వేరే ఇతర ఇబ్బందులు లేవు అని శేఖర్‌రెడ్డి లేఖలో పేర్కొన్నాడు. మృతుడి తండ్రి జగదీశ్వర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేళ్లచెర్వు, మే 28 : మండలంలోని రామాపురం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మేళ్లచెర్వు, కందిబండ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

చింతలపాలెం : మండల పరిధిలోని రామాపురం సబ్‌స్టేషన్ నందు 132/33 కేవీ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ గుడిమల్కాపురం, దొండపాడు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కడియాల వెంకయ్య వర్ధంతి

గరిడేపల్లి, మే 28 : మండలంలోని గానుగుబండ గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు కడియాల వెంకయ్య వర్ధంతిని సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి వెంకయ్య చేసిన అభివృద్ధి మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కడియాల అప్పయ్య, కె.నర్సింహారావు, భిక్షం, సైదులు, బుచ్చయ్య, ఈశ్వరాచారి, శ్రీను, భద్రయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి

బొడ్రాయిబజార్ : ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కమ్మ జన సేవా సమితి నాయకులు

బొడ్రాయిబజార్, మే 28 : మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు, దివంగత నందమూర్తి తారక రామారావు 101వ జయంతిని మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పార్క్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కమ్మ జన సేవా సమితి నాయకులు పాల్గొన్నారు.

జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో

స్వర్గీయ నందుమూరి తారకరామారావు జయంతిని జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళావేదిక అధ్యక్ష, కార్యదర్శులు బుర్రి వెంకటేశ్వర్లు, గుంగా రమేశ్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళావేదిక సభ్యులు పాల్గొన్నారు.

కోదాడ : కోదాడ పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జనపనేని కృష్ణారావు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు కొల్లు వెంకటేశ్వర్‌రావు, ముండ్రా మల్లికార్జున్, వేమూరి సురేశ్, యర్ర లక్ష్మీనారాయణ, మైక్ నాగుల్, గౌను శ్రీనివాస్‌గౌడ్, రంగా చారి, అప్పారావు, టేకుమట్ల దుర్గారావు, మాధవరావు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : ఎన్టీఆర్ జయంతిని ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, బూరు లక్ష్మయ్య, ముత్తవరపు మురళి పాల్గొన్నారు.

గరిడేపల్లి : ఎన్‌టీఆర్ సేవలు మరువలేనివని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఎన్‌టీఆర్ జయంతి వేడుకలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పాతకోటి లింగారెడ్డి, అధికార ప్రతినిధి మర్రి రాములు, రామచంద్రారావు, శ్రీనివాస్‌రెడ్డి, రవి, సైదులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెద్ద మైసమ్మ పండుగకు మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కు ఆహ్వానం



మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న పెద్ద మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు

నాగారం, మే 28 : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఈ నెల 29న పెద్ద మైసమ్మ పండుగ మహోత్సవం సందర్భంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌ను తిరుమలగిరిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పెద్ద మైసమ్మ కమిటీ సభ్యులు ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో వడ్డె వెంకయ్య, ఈదుల కిరణ్‌కుమార్, మేడి మల్లేశ్, దర్శనం శేఖర్, మహేందర్, రమేశ్ పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రారంభం

భక్తాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

బొడ్రాయిబజార్, మే 28 : జిల్లా కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం సమీపంలోని భక్తాంజనేయస్వామి దేవస్థానంలో ఐదు రోజుల పాటు కొనసాగే హనుమాన్ జయంతి వేడుకల్లో మంగళవారం కలశ స్థాపనతో ప్రారంభమయ్యాయి. సుధాకర్ పీఈసీ అధినేతలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ కొత్త ఆంజనేయులు, ఇన్‌చార్జి ఈఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

నేడు అష్టోత్తర శతఘటాభిషేకం

హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం 8 గంటలకు ఆంజనేయస్వామికి అష్టోత్తర శత ఘటాభిషేకం, సుందర హోమం, అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దేవాలయ ఫౌండర్, ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు తెలిపారు.

అనుమతులు లేని పాఠశాలలను రద్దు చేయాలి

- పీడీఎస్‌యూ నాయకులు

డీఈఓ అశోక్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

బొడ్రాయిబజార్, మే 28 : జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమంగా అడ్మిషన్స్ చేస్తున్న శ్రీ చైతన్య స్కూల్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అనుమతులు రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్కూల్స్‌ను సీజ్ చేయాలని కోరుతూ డీఈఓ అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. సూర్యాపేట జిల్లాలో నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీబీగూడెం వద్ద సీడీఎస్ఈ సెంట్రల్ స్కూల్‌కు ఎలాంటి అనుమతులు లేకుండానే శ్రీ చైతన్య యాజమన్యం నడిపిస్తుందని ఆరోపించారు. అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోకుంటే తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సూరం విజయ్‌రెడ్డి, వీరబాబు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

- సీపీఐ నాయకుడు రాములు

హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు రాములు

హుజూర్‌నగర్, మే 28 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అభివృద్ధికి చిహ్నమని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు అన్నారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మతతత్వ బీజేపీకి బుద్ధి చెప్పేలా లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండు వెంకటేశ్వర్లు, ఇందిరాల వెంకటేశ్వర్లు, సోమగాని కృష్ణ, పద్మ, వెంకన్న, వెంకయ్య, వెంకన్న, స్టాలిన్, నరేందర్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సైదులు

మేళ్లచెర్వు, మే 28 : సిమెంట్ పరిశ్రమల్లో, గ్రామ పంచాయతీల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెరుగక చాలీచాలని వేతనాలతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఏండ్ల తరబడి పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. ఆయన వెంట జానీ, ఎల్లయ్య, వెంకటి ఉన్నారు.

లింగమంతులస్వామి జాతరలో భక్తుల సందడి

ఆత్మకూర్.ఎస్, మే 28 : మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో లింగమంతుల స్వామి జాతర ఉత్సవాలు మంగళవారం భక్తులతో సందడిగా మారాయి. జాతర ఉత్సవాల్లో మూడోరోజు మాణిక్యమ్మ వేషాధారణ పలహారపు బండ్ల ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం గుడి వద్ద స్థానిక దాతలు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

గొలుసుకట్టు వ్యాపారాలతో ముప్పు

- పీఆర్ ఫౌండేషన్ చైర్మన్ అరవిందరెడ్డి

గరిడేపల్లి, మే 28 : గొలుసుకట్టు వ్యాపారాలకు గ్రామాల్లోని యువత ఆకర్షితులై భారీగా నష్ట పోతున్నారని దాంతో వారికి పెనుముప్పు పొంచి ఉన్నదని పాసుగోడు గ్రామానికి చెందిన జేపీఆర్ ఫౌండేషన్ చైర్మన్ జోగు అరవిందరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాల పేరుతో ఓ కంపెనీ వారు ఒకొక్కరి నుంచి రూ.15 వేలు తీసుకుని ఒక ఐడిని కేటాయించి వారికి కుడి, ఎడమవైపున మొత్తం పది మందిని జాయిన్ చేస్తే రూ. 33 వేల కమీషన్ వస్తుందనే స్కీమ్‌ను ఆయన తీవ్రంగా నిరసించారు.యువత ఇటువంటి గొలుసుకట్టు వ్యాపారాల పట్ల ఆకర్షితులై మోసపోవద్దన్నారు. గ్రామాల్లోని యువత అర్థం చేసుకుని నడుచుకోవాలన్నారు. అధికారులు ఇటువంటి వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

కరుణాసాగర్‌రెడ్డి మృతి బాధాకరం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సైదులు

మోతె, మే 28 : మండలంలోని బుర్కచర్ల గ్రామ మాజీ సర్పంచ్ దాచపల్లి కరుణాసాగర్‌రెడ్డి అకాల మరణం బాధాకరమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు అన్నారు. ఆయన పార్థివ దేహానికి మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ గుగులోతు శంకర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా వెంకన్న, మండల నాయకులు మిక్కిలినేని సతీశ్, శోభారాణి, యాదగిరిరెడ్డి, మారయ్య ఉన్నారు.